# అలి వేణి కర్

బాలకవి అల్లమరాజు బ్రహ్మానందముగారు.

౧

"వెళుతున్నా! తలుపువేసుకో"

"ఎక్కడికి?"

"అదే అడగవద్దన్నా"

"యేమిటి?"

"వెళుతోన్నప్పుడు ఎక్కడికిఅని"

"మరేమని అడగమన్నారు?"

"అడగడమెందుకు?"

"కార్యేషు మంత్రీ" అన్నారుకాబట్టి యేకార్యంమీద వెడుతున్నారోయని"

"కార్యంలేకుండా కదలనే కదలదుప్రాణి"

"కాదండీ............"

"యేడిశావు, తలుపువెయ్యి."

"చెప్పరుకాదూ?"

"నీకేంచెప్పాను"

"కాదండి యిప్పటివరకు ఫూరంతాతిరిగి వచ్చారుకదా మళ్ళీ యింతలోనే ఎక్కడికిఅని"

"............"

"............"

"ఊఁ! పనివుంది తలుపువెయ్యి"

"బజారులోనా? అయితే కొబ్బరినూనె" బిస్కట్లు పంకండేం?

"బజారులోనికికాదు"

"కాకపోతే వోఘుడియ యింట్లో కూర్చోరాదు? కిష్టిగాడు మీకోసం యేడుస్తున్నాడు."

"పనివుందని చెప్పలే"

"ప్రొద్దున్నసగా వెళ్ళారు. యిప్పుడొచ్చారు. బజారులోనికి కాదంటారు, మళ్ళీ ప్రయాణమవుతారు. యింకెక్కడికండి?"

"వేశిచోటకు"

"అనవసరంగా కాలంవ్యర్థంపరుస్తారెందుకు?"

"ఎవరికితోచినపని వారికవసరమే"

"అవసరము, అనవసరము గ్రహించవలసిందనే కోరుతున్నా"

"............"

"............"

"పురుషసింహాలు విచ్చలవిడిగావిహరిస్తాయి ఎరుగుదువా?"

"అవును సంధ్యారాగమున ఆడసింగముల ఆటలకు సాధారణంగా లొంగిపోతాయికూడాను"

"మాటలు బాగానే నేర్చేవుకాని అధికప్రసంగం కట్టిపెట్టి దయచేస్తే బాగుంటుందేమో?"

"నామాటవినక మీరు తప్పక దయచేస్తామంటోంటె లోపలకు దయచేయకేంచేస్తాం?"

"ఊఁ!. అలాగా?"

"ఔను."

"సరే!"

"కాని. వికసించిన సుపుష్పాలపైనే భ్రమరాలువాల్తాయి కాని మధురహితమైనవి, ఛిద్రమైనవి చూడనేచూడవు."

"పాడుపువ్వులు మాకూ తెలుసు

"............"

"............"

"వెళుతున్నారా! ఎందరాళే దయచేయండేం?"

“............”

౨

“అలివేణీ!”

“............”

“అలివేణీ!!”

“ఆఁ! ఆఁ!”

“............”

“యెవరు?”

“నేను”

“నేనంటె”

“నిన్న బత్తాలు పడ్డా వరగడుపేనా?”

“ఓహో! రాణీ రాజాగారా?”

“జ్ఞాపకముందీ?”

“............”

“............”

“దయచేయండి, దయచేయండి.”

“ముసలదేది”

“వూరుకివెళ్ళింది”

“............”

“ముసలిదెందుకు?”

“నిన్నా మెతో మాట్లాడినాను నీకాసంగతి చెప్పిందా?”

“యేమిసంగతి!

“............”

“............”

“నీకు తెలియనిసంగతికాదు”

“తెలిసియేయుండవచ్చు, ప్రస్తుతం జ్ఞాపకం లేదు.

“అలా అంటోంటె యేం చెప్పను?”

“అవసరమైతే ముసలమ్మతో చెప్పినమాటలే”

“అవి నీతో చెప్పడం.........”

“మాటచెప్ప నాకంతసంకోచిస్తున్నా రేం?”

“అలాంటి మాటగనుక”

“అయితే యిప్పట్లో మీకార్యానికిగూడా.........”

“ఆఁ! అట్లంటున్నా వేం?”

“యీస్థితి అటువంటిది”

“ఆటంకం సున్నా, అనేవాళ్లు పూర్ణానుస్వారం, యీస్థితి కేం?”

“.........యిటువంటి విషయాల్లో చూస్తోన్నస్థితికే చెప్పుతున్నా.”

“అవేంచేస్తాయి”

“బాధిస్తాయి”

“ఓఁ! లెఖ్ఖా”

“తమచిత్తం”

“చిత్తం నీయత్తం”

“అయితే నేచెప్పేదేముంది!”

“నేనూ చెప్పవలసినదిలేదు. చేయ......”

“......—...”

“............”

3

“అబ్బ! అబ్బ!

“యేం? నిద్రపడుతో లేదాండి?”

“............”

“అబ్బా! అబ్బా! అంటున్నా రేం?”

“ఖర్మం”

“............”

“ఉస్సు! రామచంద్ర”

“తలకాయనొప్పాండి”

“యే నొప్పిలేకపోతే యీబాధెందుకు!”

“బాధలోకూడా లౌక్యమే”

లౌక్యానికి బాధేమిటి”

“అలా అంటే యిలాఅంటారా?”

“యెలాఅన్నా”

“ యేమీ అనలేదు, వూరుకుందురు ”

“ వూరుకోవడమే కాదు; యేం చేయమన్నా చేస్తా ”

“ ............”

“............”

“ రవిణీ! రామచంద్రావుని పిలిపిద్దు ”

“ యెందుకు? ”

“ మందుకు ”

“ మీ కేం? ”

“ చెప్పినమాట విననందుకు ”

“ యెవరు చెప్పినమాట ”

“ స్త్రీలు చెప్పినమాట ”

“ యిప్పుడేం ? ... ...”

“ జబ్బు ...జబ్బు ...అబ్బబ్బా ...జబ్బే !! ”

“ పురుషసింహాలు విచ్చలవిడిగా విహరిస్తాయి కాదూ? ”

“............”

“ పాడుపువ్వులు మీకూ తెలుసునే! ”

“............”

“ పొరుగింట పుల్లకూరరుచి అంటే యిదే ”

“............”

“ అలివేణిదగ్గరకు వెళ్ళారా?”

“ ఆఁ! ”

“ అలివేణీకర్ హోరెత్తుతోందన్నమాట”

“............”

“ రామచంద్రావుని పిలిపిద్దు ”

“ ఆ పనులన్నీ నిన్నే జరిగాయి యథావిధిగా ”

“ యేంపనులు ”

“ నే కబురంపించడం, ఆయనరావడం, మందియ్యడం. ”

“ దేనికి! ”

“ మీ జబ్బుకు ”

“ నా జబ్బు నీకేలా తెలిసింది? ”

“ దాసీమూరి చెప్పింది! ”

“ యేమని? ”

“ మీ రక్కడ నున్నారని, దానిదగ్గర ... ”

“ నీయవ్యాజ ప్రబోధమును తిరస్కరించినందులకు కూడా కోపింపకు. నాపై విశ్వైక ప్రేమను జూపినందులకు నే నీకు దాసుణ్ణి, నాశాంతినిధానమవు నీవే...... యింకా యెందుకు నన్నీ ...

“ యింకా యెందుకేమిటి? మనోవాంఛ తీరినప్పిమ్మట గాని తత్కాల ఫలాఫలముల నెరుంగలేము. ”

“ పూర్ణమయింది. ఫలితమనుభవిస్తున్నా, తప్పుచేశా శిక్షించుపడతా.”

“ యెవరికర్మ వారికే శిక్షావిధానము ”

“.........”

“ ఎలావుంది?”

“ నీదయ కావాలనిపుంది ”

“ అలివేణిదయ కాదుకదా? ”

“ కాదు ......కాదు ......కాదు......”

“ యేకార్యమందయినా వుత్తరచర్యలాలోచిస్తోండండి ”

“ నీ అమృతవాక్కులు మరపురావు, నిన్నంటియున్నందుకైనా దయరానీ ”

“ విచారించకండి, యిదిగో మందు. ”

“.........”

“.........”

“ హోయి! ......హో ...!...”

“ యెలావుంది?”

“ అలివేణీకర్ని అణుగుతోంది”

“ యింకా అణగాలి శాంతంపొందాలి ఆనందం అనుభవించాలి.”

“ యదార్థమే”

106

“……—”

“ఎంతపనిచేశావు? అలివేణీ—— నీదీత ప్పుకాదులే——కర్మ కలితులంకాదుకదా?”

“తరువాత పశ్చాత్తాప మనుభవించుదురు గాని, యిప్పట్లో విశ్రాంతి మీకవసరం. బాధని వారణవతోందంటున్నారుగా? నిద్రించండి విసరుతోంటా.”

“———”

“యశోవంతులగుట కష్టతరంగాని అపకీర్తి పాలగుట సులభసాధ్యము. అపకీర్తి పరిహారనిందాస్థానము——యీవిసనకర్రకూడా అలివేణికర్——అలివేణీకర్ అంటోంది విసరుతోంటె ఎంతైనా వాడిదేమహిమ.”

“ఊఁ———”

“———”

# వెంకటేశంగారి వేదాంతం.

ముళ్లపూడి వెంకట సుబ్రహ్మణ్యంగారు.

వెదురుపాక అగ్రహారంలో అచ్చెన్నావధాన్లగారి బుచ్చన్నశాస్త్రికి రవణక్క ఒక్కతేకూతురు. కూతురుని వదిలిపెట్టుండలేక శాస్త్రి అల్లుడు వెంకటేశాన్ని యిల్లరికం తెచ్చుకున్నాడు. వెంకటేశం నిరక్షరకుక్షి. ఆ పూటకేనా గతిలే—కు. మంచి తిండిపోతు. తీసికెడితే చాలని అత్తారింటి కొచ్చాశాడు. చదువురేకపోకంచేత వ్యవసాయం డ్యూటీలో పెట్టారు అల్లుణ్ణి. అడ్డమయిన చాకిరీ చేస్తూ అత్తారింట్లో కాలక్షేపం చేస్తూవున్నాడు. యిల్లావుంటోంటే స్వర్గానికెళ్లింది వెంకటేశంపెళ్ళాం.

యేంచాస్తాడు-అత్తారు వెళ్లకొట్టశారు. కుండలు డింకీలు కొట్టేయి. యేంచెయ్యనురా భగవంతుడా అనుకొన్నాడు. ఓమెత్తు యెత్తాడు. యేడుకొండలవాడా వెంకటరవణా అని తిరపతి కొండకు వెళ్లే బిచ్చగాండ్రతో స్నేహం చేశాడు. వారి దయసంపాదించి వాళ్లతో తిరపతి వెళ్లాడు. తల వెంకటరమణమూర్తి కిచ్చాశాడు.



తిరిగీ వాళ్లతో వచ్చాశాడు. వాళ్ల సాయంవల్ల తిన్నగా విశాఖపట్నం దగ్గర పాడూరు అగ్రహారం జేరేడు. అది రెండువందల బ్రాహ్మణ అగ్రహారం.